ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

లింగంపేట మైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన నాయకులు

గాంధారిలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధికారులు

చిన్న రాంపూర్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి/ఎల్లారెడ్డి/ గాంధారి/ లింగంపేట/ నాగిరెడ్డిపేట/ రామారెడ్డి/బాన్సువాడరూరల్/బీబీపేట్/భిక్కనూరు/ బాన్సువాడ/మాచారెడ్డి, సెప్టెంబర్ 5 : జిల్లావ్యాప్తంగా గురుపూజోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టీచర్లను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి పూలమాలలు వేసి శాలువాలు కప్పి సత్కరించారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని అన్నారు. ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని సూచించారు. విద్యతోపాటు క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని చెప్పారు. ప్రభుత్వ మెడికల్, డెయిరీ టెక్నాలజీ కాలేజ్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద డిగ్రీ కళాశాలల నుంచి 21 మంది ప్రొఫెసర్లను సత్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఈవో రాజు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ నాగ రాజుగౌడ్, కార్యదర్శి రఘుకుమార్, జిల్లా కరస్పాండెంట్ డాక్టర్ పీవీ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

గాంధారి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండలంలోని ఆయా పాఠశాలల్లో పనిచేసే చంద్రశేఖర్, రాజా పండిత్, మల్లేశ్, బాసెట్టి, రమేశ్, రామకృష్ణ, సునీత, గోవర్ధన్‌గౌడ్, సుజాత, సువర్ణ, నాగవేణి, కల్పన, రామనుజన్, శంకర్‌రావు, రఘు, విఠల్, ప్రవళికను సన్మానించారు. లింగంపేటలోని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరాములుతోపాటు ఉపాధ్యాయులను కాంగ్రెస్ నాయకులు పాఠశాలలో సన్మానించారు. నాగిరెడ్డిపేటలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన శ్రీలత, నర్సింహారెడ్డి, రాచప్ప, జనార్దన్, స్వేత, శ్రీలత, సంపూర్ణ, రాధిక, జ్వాలను ఎంఈవో వెంకటేశం, ఎంపీడీవో ప్రభాకర్ సన్మానించారు. తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు, నాగిరెడ్డిపేట ఎంఈవో వెంకటేశంను మాజీ జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి సత్కరించారు. సదాశివనగర్‌లోని రైతు వేదికలో మండలంలోని 23మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈవో యోసెఫ్, ఎంపీడీవో సంతోష్, కాంప్లెక్స్ హెచ్ఎం దామోదర్‌రెడ్డి సత్కరించారు. ఎల్లారెడ్డి మండలంలోని గండి మాసానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఎల్లారెడ్డి బల్దియా వైస్ చైర్‌పర్సన్ సుజాతమ్మ, గ్రామస్తులు సన్మానించారు. బాన్సువాడ మండలం చిన్న రాంపూర్, బీబీపేట్, భిక్కనూరు, బాన్సువాడ, మాచారెడ్డిలోని వివిధ పాఠశాలల్లో సర్వే పల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గండిమాసానిపేటలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎల్లారెడ్డి బల్దియా వైస్ చైర్‌పర్సన్ సుజాతమ్మ

నాగిరెడ్డిపేట మండల ఉత్తమ ఉపాధ్యాయులతో ఎంఈవో వెంకటేశం, ఎంపీడీవో ప్రభాకర్

సదాశివనగర్‌లో..

నిబంధనల ప్రకారమే ఉపాధి పనులు చేయించాలి

ఉప్పర్‌పల్లిలో కార్యదర్శి వెన్నెలను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఏపీడీ వామన్‌రావు

బీబీపేట్, సెప్టెంబర్ 5 : ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఉపాధిహామీ పనులు చేయించాలని ఏపీడీ వామన్ రావు అన్నారు. బీబీపేటలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉపాధిహామీ మూడో విడుత సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీబీపేటతోపాటు మాందాపూర్, యాడారం, జనగామ, శివారు రాంరెడ్డిపల్లి, తుజాల్‌పూర్, ఇస్సానగర్, కోనాపూర్, ఉప్పర్‌పల్లి, మల్కాపూర్, శేరీ బీబీపేట గ్రామాల్లో చేపట్టిన ఉపాధిహామీ పనులను పీఆర్‌పీలు తనిఖీ చేసి వివరాలను ప్రజావేదికలో చదివి వినిపించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలోఎస్ఆర్‌పీ శ్రీనివాస్, వినయ్, ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, ఏపీవో రజినీ, మండలంలోని ప్రత్యే కాధికారులు, టీఏలు, ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పంపిణీ

బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో పెరటి కోళ్లను పంపిణీ చేస్తున్న నాయకులు

నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 5 : బీర్కూర్‌లో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా గురువారం పెరటి కోళ్లను పంపిణీ చేశారు. మండలానికి మొత్తం 1,500 పెరటి కోళ్లు వచ్చాయని, మహిళలకు అదనపు ఆదాయం కోసం పెరటి కోళ్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, వెటర్నరీ డాక్టర్ వెంకటేశ్, గ్రామ సంఘం అధ్యక్షురాలు స్వరూప, సావిత్రి తదతరులు పాల్గొన్నారు.

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబర్ 5 : జిల్లాలో పోషణలోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 0 నుంచి 3 ఏండ్లు ఉన్న పిల్లల మెదడు ఎదుగుదలకు పోషణ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రక్తహీనత శిబిరాలను నిర్వహించి పరీక్షలు చేసి అవగాహన కల్పించాలన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖల సమన్వయంతో పోషణ్ అభియాన్, పోషణ మాసం కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి చంద్రశేఖర్, అడిషనల్ డీఆర్డీవో మురళి, సీడీపీవో శ్రీలత, సూపర్‌వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి గణపతినే పూజించాలి

మట్టి గణపతిని పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ జిల్లా ప్రజలకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి పర్యావరణహితమైన మట్టి గణపతులను గురువారం కలెక్టర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సీపీవో రాజారామ్, జడ్పీ సీఈవో చందర్ నాయక్, డీపీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలను కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గోదాంను సందర్శించి ఈవీఎంల భద్రతను పరిశీలించినట్లు తెలిపారు. ఈవీఎంల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

హత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని ఉరి తీయాలి

కామారెడ్డిలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

కామారెడ్డి, సెప్టెంబర్ 5 : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్‌లో ఆదివారం ఆడబిడ్డపై హత్యాచారానికి పాల్పడిన షేక్ మగ్ధూంను వెంటనే ఉరి తీయాలని భారతీయ మహిళా, గిరిజన మోర్చా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన చేపట్టి బస్టాండ్ వద్ద తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గిరిజన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. మహిళలపై హత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు నవీన్‌నాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, రవీందర్ రావు, నాయకులు హారిక, రవి, రాజు, రంజిత్, నరేశ్‌రెడ్డి, లింగం, బాలమణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ

భిక్కనూరు, సెప్టెంబర్ 5 : మండల కేంద్రంలో భారతి ఫౌండేషన్ తరపున న్యాయవాది రాజాబాబుగౌడ్ వెయ్యి మట్టి వినాయకుల విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, సిద్దాగౌడ్, జ్ఞానేశ్వర్, రాకేశ్, ప్రవీణ్, కల్యాణ్, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీబీపేట్‌లో..

బీబీపేట్, సెప్టెంబర్ 5 : మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఆర్ఎం గార్డెన్స్‌లో ఉదయం 9 గంటలకు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేయనున్నట్లు ఫౌండేషన్ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 5 : ఉపాధ్యాయులు విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. మండలంలోని నాచుపల్లి మినీ గురుకుల బాలికల పాఠశాలను ఆమె గురువారం తనిఖీ చేశారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో ఉపాధ్యాయుల పనితీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గైని స్వాతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నస్రుల్లాబాద్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిసున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిజిస్టర్‌ను పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని రుచి చూశారు. మండల సమీకృత భవనం ఆవరణలో మొక్కలను నాటారు. ఆమె వెంట తహసీల్దార్ ప్రవీణ్, గిర్దావర్ హన్మాండ్లు, డీటీ భావయ్య, ఎంపీవో సూర్యకాంత్, మండల విద్యాధికారి నాగేశ్వర్ రావు, ప్రధానోపాధ్యాయులు చందర్, హన్మాండ్లు, ఏపీఎం గంగాధర్, ఏపీవో సౌజన్య, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

భోజనాన్ని రుచి చూస్తున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

నిజాంసాగర్, సెప్టెంబర్ 5: పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో గంగాధర్ సూచించారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో ఓటరు జాబితా సర్వేను త్వరగా పూర్తిచేయాలన్నారు. వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. సమావేశంలో ఎంపీవో అనిత, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న టెక్నికల్ డీఈఈ ప్రభాకర్

లింగంపేట, సెప్టెంబర్ 5: విద్యుత్ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని టెక్నికల్ డీఈఈ ప్రభాకర్ సూచించారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో శెట్పల్లిసంగారెడ్డి, లింగంపేట సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వర్షం వెలిసిన అనంతరం ఎల్‌సీ తీసుకున్న తరువాతనే మరమ్మతులు చేయాలన్నారు. డీఈ విజయ సారథి, ఏడీఈ తిరుపతిరెడ్డితోపాటు లింగంపేట, శెట్పల్లిసంగారెడ్డి సెక్షన్ల పరిధిలోని విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో వ్యవసాయాధికారుల సర్వే

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 5: మండలంలోని సోమార్‌పేట, మల్లయ్యపల్లి, మాచాపూర్, ఎల్లారెడ్డిలో వ్యవసాయ శాఖ అధికారులు గురువారం రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే చేపట్టారు. రుణమాఫీ కాని రైతులతో మాట్లాడి పూర్తి వివరాలు నమోదు చేసుకున్నారు. సర్వేలో ఎల్లారెడ్డి మండల వ్యవసాయాధికారి అనిల్ కుమార్, ఏడీఏ లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ

కామారెడ్డిలో మాట్లాడుతున్న బల్దియా చైర్‌పర్సన్ ఇందూప్రియ, ఎల్లారెడ్డిలో డీఎస్పీ శ్రీనివాసులు

ఎల్లారెడ్డి రూరల్/ నిజాంసాగర్/ కామారెడ్డి/ బాన్సువాడ/ నస్రుల్లాబాద్/ మాచారెడ్డి, సెప్టెంబర్ 5: అన్ని మతాల పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ అన్నారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో శాంతి కమిటీ సభ్యులు, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, ట్రాన్స్‌కో, ఫైర్ తదితర శాఖల అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. బాన్సువాడలో అన్ని రాజకీయపార్టీలు, యువజన సంఘాల నాయకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గంగాధర్, పట్టణ సీఐ కృష్ణ, సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, డాక్టర్ అంజిరెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ రవీందర్ గుప్తా, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయాణ గౌడ్, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీవో సూర్యకాంత్, ఏఈ అరవింద్ తదితరులు పాల్గొన్నారు. మాచారెడ్డిలో ఎస్సై అనిల్, తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో గోపీబాబు, ఆర్ఐ మాలిక్, ట్రాన్స్‌కో ఏఈ వెంకటరమణాచారి పాల్గొన్నారు. ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న వినాయక మండపాలకు రక్షణ కల్పించే అవకాశం ఉంటుందని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. ఎల్లారెడ్డిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాల నిర్వాహకులు విద్యుత్, కోతులతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల రక్షణకు పోలీసుల బాధ్యత ఉంటుందని, నిర్వాహకులు కూడా నిత్యం ఇద్దరు బందోబస్తు ఉండాలన్నారు. సీఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. విగ్రహం సైజు పెద్దగా కాకుండా భక్తితో పూజలు చేయాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎస్సై మహేశ్, ట్రాన్స్‌కో ఫోర్‌మన్ గంగాధర్, ఆయా గణేశ్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణ సూచించారు. నిజాంసాగర్‌లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. డీజేలకు అనుమతి లేదని తెలిపారు. సమావేశంలో ఎస్సై సుధాకర్, ఎంపీడీవో గంగాధర్, తహసీల్దార్ భిక్షపతి, ఏఈ లక్ష్మణ్, నాయకులు బాలసాయిలు, హనీస్, రాము రాథోడ్, శ్రీనివాస్, రమేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.

NT-331758

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

లింగంపేట మండల ప్రత్యేక అధికారిగా డీఆర్డీవో

డీఆర్డీవోను సన్మానిస్తున్న అధికారులు

లింగంపేట, సెప్టెంబర్ 5: మండల ప్రత్యేక అధికారిగా డీఆర్డీవో సురేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ప్రత్యేకాధికారిగా విధులు నిర్వహించిన డీఈవో రాజు స్థానం లో డీఆర్డీవోను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా బాధ్యతలను స్వీకరించిన ఆయనకు మండల స్థాయి అధికారులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేశ్, సెర్ప్ ఏపీఎం చామంతి శ్రీనివాస్, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రంలో భోజనం పంపిణీ

రామారెడ్డి, సెప్టెంబర్ 5: ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు రామారెడ్డిలోని పలు ఇండ్లల్లోకి నీరు చేరింది. దీంతో వారికి గ్రామ పంచాయతీ సిబ్బంది పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రంలో ఉన్న 150మందికి రామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీ హిందీ లెక్చరర్ రాజు గురువారం మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటుచేశారు. దీంతో బాధితులు, తోటి లెక్చరర్లు ఆయనను అభినందించారు.

భోజనాన్ని వడ్డిస్తున్న లెక్చరర్ రాజు

మట్టి వినాయకులను పూజించాలి

మట్టి గణపతులను తయారు చేస్తున్న సాతెల్లి మహేశ్

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 5: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని తహసీల్దార్ అల్లం మహేందర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్ద సైజులో ఉన్న పీవోపీ వినాయకులకు బదులు చిన్నగా ఉన్న మట్టి గణపతులను నెలకొల్పాలని వినాయక మండపాల నిర్వాహకులకు సూచించారు. మండపాల వద్ద నిత్యం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.

38ఏండ్లుగా మట్టి గణపతుల తయారీ..

పట్టణానికి చెందిన సాతెల్లి మహేశ్ 38 ఏండ్లుగా మట్టి వినాయకులను తయారు చేస్తున్నాడు. చెరువుల్లో నీరు లేకున్నా సులువుగా భూమిలో కలిసిపోయే విధంగా తాను మట్టి వినాయకులను తయారు చేస్తున్నట్లు తెలిపాడు. చెరువుల నుంచి బంక మట్టిని తీసుకువచ్చి పండుగకు మూడు రోజుల ముందు నుంచి గణపతులను తయారు చేస్తానని చెప్పాడు. ఇండ్లళ్లో చాలా మంది మట్టి వినాయకులను నెలకొల్పి పూజలు చేస్తారని తెలిపారు.

రహదారికి మరమ్మతు

రోడ్డుకు మరమ్మతు చేయిస్తున్న నాయకులు

లింగంపేట, సెప్టెంబర్ 5: మండలంలోని నాగారం గ్రామ శివారులోని కాసులకత్త వద్ద రహదారికి మరమ్మతులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షానికి వరద తాకిడితో వంతెనకు ఇరువైపులా కోతకు గురైంది. దీంతో ప్రజలు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు తాత్కాలికంగా మొరం పోసి రాకపోకలను పునరుద్ధరించారు. కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, నాయకులు రాజు, నగేశ్, సంగయ్య, రామాగౌడ్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.